**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 05.11.2024** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. **పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.**
2. **ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరి కోట అంతరిక్ష కేంద్రం నుంచి వచ్చే నెల యూరోపియస్ స్పేస్ ఏజెన్సీ మిషన్ పేరుతో ప్రోబ్-3 ను భారత్ ప్రయోగించనుంది.**
3. **వీధి వ్యాపారులు ఆహార నాణ్యత పరిశుభ్రత పాటించాలని, ఆహార విషయంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను నిలబెట్టాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ కోరారు.**
4. **ఆటో రిక్షా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు డిమాండ్ చేశారు.**

---------------------------

**PARLIAMENT SESSION**

**పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ సమావేశాలు డిసెంబర్ 20వ తేదీ వరకు కొనసాగుతాయి. నవంబర్ 26న రాజ్యంగం ఆమోదించి 75 సంవత్సరాలు కావడంతో సంవీధాన్ సదన్ సెంట్రల్ హాల్ లో వేడుకలు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.**

-----------------------------

**JITENDRA CONCLAVE**

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరి కోట అంతరిక్ష కేంద్రం నుంచి వచ్చే నెల యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ మిషన్ పేరుతో ప్రోబ్-3 ను భారత్ ప్రయోగిస్తుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈ రోజు న్యూఢిల్లీలో భారతీయ అంతరిక్ష సదస్సు 3.0ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ప్రతి రంగంలో అంతరిక్ష సాంకేతికతను ఉపయోగిస్తున్నారన్న విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. నావిగేషన్, ఉపగ్రహ ఛాయ చిత్రాలు, భూభాగ మ్యాపింగ్ లల్లో అంతరిక్ష సాంకేతికత ఉపయోగంతో స్మార్ట్ సిటీల నిర్మాణానికి దోహదపడుతుందని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో తమ సహకారాన్ని 2 శాతం నుంచి 10 శాతంగా పెంచడమే భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు.

-----------------------

**Food Safety**

వీధుల్లోని ఆహార వ్యాపారులు ఆహార నాణ్యత పరిశుభ్రత పాటించాలని, ఆహార విషయంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను నిలబెట్టాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కోరారు. ఈ రోజు మంత్రి హైదరాబాద్ లో ఆహార భద్రత, ప్రామాణికల ప్రాధికార సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ జారీ చేసిన లైసెన్స్ లను రిజిస్ట్రేషన్ పత్రాలను వీధి ఆహార వ్యాపారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆహార భద్రత యంత్రాంగాన్ని త్వరలో మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. కాగా వరంగల్, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో మూడు ఆహార భద్రాత ల్యాబరెటరీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆహార నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్లలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని, మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఆహార నాణ్యత పరిశీలించి ఇన్ స్పెక్టర్ల సంఖ్యను పెంచుతామని తెలిపారు. ఐదు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లను కూడా అందుబాటులో ఉంచుతామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఆహారానికి సంబంధించిన

వ్యాపారాల్లో ఉన్నవారు మంచి ఆహారానికి గుర్తింపుగా ఉన్న హైదరాబాద్ పేరును కొనసాగించాలని చెప్పారు.

-----------------------

**RAHUL GANDHI**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ సాయంత్రం హైదరాబాద్ కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నాయకులు రాహుల్ గాంధీకి బేగంపేట్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

-----------------------

**కులగణన**

కాగా.. కులగణన పై కాంగ్రెసు పార్టీ సంప్రదింపుల సమావేశానికి రాహుల్ గాంధీ హాజరయ్యారు. రాష్ట్రంలో రేపటి నుంచి కుల గణన జరగనున్న నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన మేధావులు, సామాజిక, రాజకీయ, కుల, సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కాంగ్రెసు పార్టీ సేకరించేందుకు బోయినిపల్లి లోని గాంధీయస్ ఐడియాలజీ సెంటర్ లో ఈ సమావేశం జరుగుతోంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పార్టీ నాయకులు హాజరయ్యారు.

-----------------------

**CM**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీన తన పుట్టిన రోజు సందర్భంగా నల్గొండ జిల్లాల్లోని మూసీ నది పరివాహక ప్రాంతంలో 6 కిలో మీటర్ల  వాకతాన్ ను చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని పూజలు చేస్తారు. అనంతరం మూసీ నది సుందరీకరణకు మద్దతుగా పార్టీ ఏర్పాటు చేసిన వాకతాన్ లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మూసీ నది కాలుష్యంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులతో ఇతర వర్గాల ప్రజలతో సమావేశమవుతారు. ఇదిలా ఉండగా భువనగిరి ఎంపీ, కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ పార్టీ నాయకులు ఈ రోజు అధికారలతో కలిసి వాకతాన్ మార్గంలో ఏర్పాట్లను పరిశీలించారు.

-----------------------

**PHASE II**

రైతులకు సరైన ధర అందిస్తు నిత్యవసర ఆహార పదార్థాల ధరలను స్థిరంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ రోజు న్యూఢిల్లీలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి భారత బ్రాండ్ రైస్ ఆట రెండవ దశను ప్రారంభించారు. భారత్ బ్రాండ్ గోధుమలు కిలో 30 రూపాయలు, భారత బ్రాండ్ రైస్ కిలో 34 రూపాయలకు అందుబాటులో ఉంది. ఈ కార్యక్రమం అనంతరం మీడియా సమావేశంలో జోషి మాట్లాడుతూ.. సామాన్య వినియోగదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యల్లో ఇది కీలకమైన చర్య అని పేర్కొన్నారు.

-----------------------

**DAMODAR**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఈ రోజు బాలానగర్ లో లయన్స్ కంటి ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. 2 కోట్ల 50 లక్షల రూపాయలతో ఈ ఆసుపత్రిని నిర్మించనున్నారు. గత 40 ఏళ్లుగా సామాన్య ప్రజలకు నిరంతరంగా సేవలందిస్తున్న వై. కిషన్ రావు లయన్స్ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

----------------------------

బండి సంజయ్ కుమార్

గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఎంపీ నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, తర్వాత అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

----------------------------

**PROTEST**

శంషాబాద్ లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఈరోజు ఒక ప్రార్థన మందిరంలో విగ్రహాల విధ్వంసం జరగడంతో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఉదయం ప్రార్థన మందిరం పూజారి భక్తులు వచ్చినప్పుడు ఈ విధ్వంసం జరిగినట్లు గమనించారు.. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి ఈ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. మత సంస్థలతో కలిసి అనేకమంది స్థానికులు దోషులను శిక్షించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సంఘటనకు సంబంధించిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి మతి స్థిమితం లేదన పోలీసులుతెలిపారు.

--------------------------

**KTR**

ఆటో రిక్షా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న ఆటో డ్రైవర్ యూనియన్లు ఈరోజు హైదరాబాద్లోని ధర్నా చౌక్ లో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాదాపు 6:50 లక్షల మంది ఆటో డ్రైవర్ల పరిస్థితి దిగజారిపోయిందని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రకటించి ఆటోడ్రైవర్ల పరిస్థితి మాత్రం విస్మరిస్తోందని ఆయన ఆరోపించారు. నెలకు ₹1000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆటో డ్రైవర్లు న్యాయంగా చేస్తున్న డిమాండ్లను పరిశీలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ధర్నా చౌక్ కు ఆటో లో ప్రయాణించారు.

-------------------------

**HARISH RAO**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను తప్పుదోవ పట్టిస్తోందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ప్రజాపాలన అని చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు యువతపై

దారుణంగా వ్యవహరించిందని తన సామాజిక మాధ్యమ పోస్టులో ఆరోపించారు. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేసిన అభ్యర్థులను పోలీసులు నిలిపివేయడాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. హైదరాబాద్ వస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అశోక్ నగర్ లోని యువతను, ఉద్యోగార్థులను కలుసుకుని వారి బాధలు వినాలని డిమాండ్ చేశారు. అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకునే అశోక్ నగర్ ప్రస్తుతం శోక్ నగర్ గా మారిందని విమర్శించారు.

--------------------------

మంచిర్యాల జిల్లా

ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి ర్యాంకు సాధించి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో వైద్యవిద్యకు ప్రవేశం పొందిన కన్నెపల్లి మండలం రెబ్బెన గ్రామానికి చెందిన ఆదివాసి విద్యార్థిని మానేపల్లి శిరీష కు జిల్లా పోలీస్ సూపరిండెంట్ డివి శ్రీనివాస్ రావు 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంబిబిఎస్ సీట్ సాధించినందుకు ఆమెను శాలువతో సన్మానించి, జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, శిరీష సాధించిన ఈ గొప్ప విజయం చాలామంది విద్యార్థులకు ఆదర్శప్రాయమని అన్నారు.

-----------------------

TTD

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎంపిక చేసిన శివాలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 'మన గుడి' ఉత్సవాన్ని నిర్వహిస్తుంది.

-----------------------